
# అనగనగా ఒక రోజు

అపూర్వ పుస్తక సేకరణ
సూరి : ... వెంకటప్పయ్య
ఆలమూరి విక్రమ్, సజ్జావారిపాలెం,
రేపల్లె. Cell : 9392055065

జి. తులసీరాం

రెండు వేల నలభై ఒకటవ సంవత్సరం...

ఆ అపార్ట్‌మెంట్ నలభై తొమ్మిదవ ఫ్లోర్‌లో ఉంది. నాలుగు గదులు, చిన్ని హాలు గల ఆ అపార్ట్‌మెంటు మొత్తం ఎయిర్ కండిషన్డ్. హాల్లో ఉన్న డైనింగ్ టేబుల్ వద్ద కూర్చుని టీవీ చూస్తూ బీఫ్ ప్యాటీస్ తింటున్నారు హర్ష, విలాసిని. టూనా వచ్చి కూర్చుంటూ ఇద్దరికీ 'గుడ్‌మార్నింగ్' అని విష్ చేసింది. ఇద్దరూ టీవీకి అతుక్కు పోయిన కళ్ళు తిప్పకుండా ''గుడ్‌మార్నింగ్ బేబీ'' అన్నారు.



టూనా చీఫ్ ప్యాటీ తీసుకొని తింటూ ''డాడ్.. రాత్రంతా గ్రాండీ (నానమ్మ) దగ్గుతూనే వుంది! ఆమె దగ్గు నా గదిలోకి వినిపించింది!'' అంది.

హర్ష టూనా వంక ఒకసారి చూసి మళ్ళీ టీవీ వైపు చూపులు తిప్పుకుంటూ ''ఆసుపత్రికి తీసుకె ళ్ళాలి! ఈరోజు మా ఆఫీసులో ప్రమోషన్స్ డిక్లేర్ చేయబోతున్నారు. కనుక నాకు కుదరదు. విల్లా విల్ యు టేక్ హర్?'' హర్ష విలాసిని అని పిలిస్తే ఆమెకు ఇష్టం ఉండదు. చీప్‌గా అన్పిస్తుంది. ఆ పేరునే ఆమె స్టైల్‌గా 'విల్లా' అని మార్చు కుంది.

విల్లా క్షణం ఆలోచించి ''ఈరోజు క్లబ్‌లో అంత ఇంపార్టెంట్ పనేమీ లేదు! నేను హాస్పిటల్‌కి తీసు కెళ్తా'' అంది. హర్ష చేతులు టవల్‌కి తుడుచుకుంటూ ''వుడ్డీ, మింటూ ఎక్కడ?'' అనడిగాడు.

వుడ్డీ టూనా చెల్లెలు. ఆ సంవత్సరమే స్కూలు వదిలి కాలేజీలో అడుగుపెట్టింది.

మింటూ సెవన్త్ స్టాండర్డ్. ''వాళ్ళింకా నిద్రపోతు న్నారు'' విల్లా అంది.

''నేను ఆఫీసుకు వెళ్ళొస్తా'' అంటూ హర్ష వెళ్ళి పోయాడు.


కాసేపు తర్వాత ''నేను క్లబ్‌కి వెళ్ళొస్తా'' అంటూ విల్లా కూడా వెళ్ళిపోయింది.

టూనా టీవీ ఆఫ్‌చేసి ఆక్సిజన్ మాస్క్, పర్స్ తీసుకొని కాలేజీకి బయలుదే రింది.

ఇంటినుంచి బయటకు అడుగు పెట్టాలంటే ఆక్సిజన్ మాస్క్ ఉండా ల్సిందే. సూసైడ్ చేసుకోవాలంటే సులభమైన మార్గం... మాస్క్ లేకుండా వీధిలో రెండు నిమిషాలపాటు నిలబడడమే! ప్రశాంత మరణం పొందవచ్చు!!

టూనా మాస్క్ తగిలించుకుని టాక్సీకోసం ఎదు రుచూడసాగింది. నిమిషం తర్వాత టాక్సీ వచ్చి ఆమె ముందు ఆగింది. టూనా టాక్సీ తలుపు తీసి లోపల కూర్చుంటూ వెంటనే తలుపు మూసింది. అది ఎయిర్ కండీషన్డ్ టాక్సీ. ఆ మాటకొస్తే అన్నీ వాహనాలూనూ! (ఆక్సిజన్ మాస్క్ తగిలించుకొని బైక్స్ నడపడం కష్టమని వాటిని నిషేధించారు. సైకిళ్లు ఎప్పుడో అంతరించి పోయాయి).

టూనా ఎక్కడికెళ్ళాలో చెప్పింది. డ్రైవర్ కారును ముందుకు పోనిచ్చాడు. అతను టూనా వద్దనున్న ఆక్సిజన్ మాస్క్ చూస్తూ ''డు యు నో వన్ థింగ్?''




అనడిగాడు. ఇంగ్లీషు పదాలు వాడకుండా తెలుగు మాత్రం ఉపయోగించి ఎవరూ సంభాషించలేరు! ప్రస్తుతం అందరూ మాట్లాడేది తెలుగు, ఇంగ్లీషు కలబోసిన తింగ్లీషు అనే భాష. దినపత్రికలు, వార పత్రికలు, పాఠ్య పుస్తకాలు ఇప్పుడన్నీ తింగ్లీషులోనే వస్తున్నాయి! తెలుగులో రావడం లేదు!!

''వ్వాట్?'' అనడిగింది టూనా.

''అరవై సంవత్సరాల ముందు 'ట్రీస్' అనేవి ఉండేవట! ఆ కాలంలో మన పూర్వీకులకు ఈ ఆక్సిజన్ మాస్క్ అవసరముండేది కాదట! డు యు నో?''

''ట్రీసా? అంటే ఏమిటి? ఎలా ఉండేవి?''

''పచ్చపచ్చగా కొన్ని పొడుగ్గా, కొన్ని పొట్టిగా ఉండేవట! కొన్ని సంవత్సరాల క్రితం మన సిటీలో కూడా 'గార్డన్స్' అని ఉండేవట! స్థలం సరిపోవడం లేదని అక్కడున్న ట్రీస్‌ని నరికి ఇండస్ట్రీ కట్టినారట! ఇప్పటికీ కొన్ని మారుమూల విలేజెస్‌లో ఒకటి, రెండు ట్రీస్ ఉన్నాయంట. ఎన్విరాన్‌మెంట్ కన్సర్వేషన్ వాళ్ళు వాటిని జాగ్రత్తగా కాపాడుతున్నారంట'' గర్వంగా చెప్పాడు డ్రైవర్.

''హౌ డు యు నో.. నీకిదంతా ఎలా తెలుసు?''

''గ్రాండ్‌మా కొంచెం పాతకాలం మనిషిలెండి! అప్పుడప్పుడు షి టెల్స్...''

టాక్సీ నూట ఇరవై కిలోమీటర్ల స్పీడ్‌తో ఫ్లైఓవర్ పైన వెళ్తోంది.

''మీ గ్రాండ్‌మా ఇంకేమి చెప్పింది?'' ఆసక్తిగా అడిగింది టూనా.

''వాళ్ళ కాలంలో నీళ్ళు ఫ్రీ అంట!''

టూనాకు గుండెపోటు వచ్చినంత పనయింది.

''వాటర్ ఫ్రీనా? ఐ జస్ట్ కాంట్ బిలీవ్ దిస్!'' అరిచినంత పనిచేసింది.

ప్రస్తుతం నీళ్ళని ఆవిరిచేసి, ఆ ఆవిరిని మళ్ళీ నీళ్ళగా మారుస్తున్నారు. (కాలుష్యం మూలంగా) ఆ నీళ్ళనే మల్టీనేషనల్ కంపెనీస్ ఇంటింటా సరఫరా చేస్తోంది. కరెంటు బిల్లు, ఫోన్ బిల్లు కట్టినా కట్టకపోయినా నీళ్ళబిల్లు మాత్రం అన్నింటికన్నా ముందు కట్టెయ్యాలి. ఒకరోజు ఆలస్యమైనా మంచి నీళ్ళ సరఫరా ఆగిపోతుంది.

''ఇట్స్ ట్రూ... అప్పుడు నీళ్ళు ఫ్రీయే కాదు, ఎంతో తియ్యగా ఉండేవట! ప్రస్తుతం మన 'బ్లాక్ పాయిజన్' కన్నా రుచిగా వుండేవట! గ్రాండ్‌మా ఎంతో గొప్పగా చెబుతుంటుంది!''

'బ్లాక్ పాయిజన్' మార్కెట్టును పట్టి ఒక ఊపు ఊపుతున్న అమెరికన్ కూల్‌డ్రింక్. అదంటే ఇష్టపడని ఇండియన్ అంటూ ఎవరూ లేరు! ఇష్టపడకపోతే అతను ఇండియనే కాదు!! రాక్షస ప్రచారం... 'డ్రింక్ బ్లాక్‌పాయిజన్ అండ్ బీ ఏన్ ఇండియన్' అనంటోంది!!!

''నువ్వు చెప్పేది బిలీవ్ చేయాలో కూడదో అర్థం కావడంలేదు! మా గ్రాండ్ మాకీ విషయాలన్నీ ఎందుకు చెప్పలేదు?'' టూనా అడిగింది.

''మా గ్రాండ్‌మాకి అబద్ధం చెప్పాల్సిన అవసరమేమొచ్చింది? నేను చెప్పిందంతా ట్రూత్!''

''ఇంకా ఏం చెప్పింది?''

''ఇప్పుడు మనం తింటున్నది ఫుడ్ కాదంట!''

''మరేందంట?''

''చెత్తంట! ఇప్పటి మన ఫుడ్ అప్పట్లో కుక్కలు కూడా తినేవి కాదంట! ఇప్పుడు మనం తింటున్న ఫుడ్‌లో బలం లేదంటుంది మా గ్రాండ్‌మా! ప్రొడక్షన్ పెంచటానికి అక్కరలేని మందులూ, పిండాకూడు వాడడం వల్ల ఫుడ్ క్వాలిటీ తగ్గిపోతోందంటూ రోజూ రాగాలు తీస్తుంటుంది. అప్పుడు మనుష్యులు ఆ గాలి పీల్చి, ఆ తిండి తిని ఎంతో బలంగా వుండేవారంట! హిమ్యానుల్లాగా!! మన లాగా పుల్లల్లాగా కాదు!''

''నిజంగానా?''

''య... మా గ్రాండ్‌మా ఇప్పటికీ ఎంతో స్ట్రాంగ్‌గా ఉంది! ఐరన్ రాడ్‌లాగా!!''

''మీ గ్రాండ్‌మా ఏజ్ ఎంత?''

''దాదాపు అరవై ఐదు ఉండవచ్చు!''

టూనా నిర్ఘాంతపోయింది.

''మనిషి లైఫ్‌స్పాన్ యాభై అయితే గ్రాండ్‌మా అరవై ఐదు సంవత్సరాలు బ్రతకడమేమిటి?''

వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల యాసిడ్ రైన్స్, భూకంపాలు ఎక్కువయ్యాయి.

''టెర్రరిజం పెరిగిపోయింది. ఎప్పుడు ఏ బంగళా కూలుతుందో చెప్పలేం! దీనికితోడు వంద లాది కొత్త సైకలాజికల్ డిసార్డర్స్ పుట్టుకొచ్చాయి. ప్రస్తుతం అందరినీ కలవరపెడుతున్న డిసార్డర్ 'మెదడు మతాష్'. ఇప్పుడూ నాలుగు గోడల మధ్య వుంటూ, రోజుకి పదహారు గంటలు క్వాంటమ్ కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేస్తూ, సూపర్ ఎక్స్‌ప్రెస్‌లా పరిగెడుతూ మనిషి ఎంతో వత్తిడికి గురవుతున్నాడు. ఆ వత్తిడి మూలంగా మెదడులోని రక్తనాళాలలో ప్రెషర్ ఎక్కువై అవి టపాకాయల్లా పగిలి మనిషి మరణిస్తున్నాడు!! ఈ 'మెదడు మతాష్' ఎప్పుడు ఎవరికి వస్తుందో చెప్పలేం! అకస్మాత్తుగా వస్తుంది!! దీనికింకా మందు కొనుగొనలేదు. వీటన్నిటి మూలంగా లైఫ్‌స్పాన్ తగ్గిపోయింది.

''అమ్మ బాబోయ్... ఇరవై ఐదు సంవత్సరాలా? మీ గ్రాండ్‌మాని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి ఎక్కించాల్సిందే!''

''డాడ్ అదే పనిలో వున్నారు!''

''అయితే మీ గ్రాండ్‌మాని ఒకసారి చూడాల్సిందే!''

''యా... తప్పకుండా!''

టూనా దిగాల్సిన కాలేజీ వచ్చేసింది. క్రెడిట్ కార్డు స్వాప్ చేసి ఆక్సిజన్ మాస్క్ తగిలించుకొని కారు దిగేసింది టూనా. ప్రతి బిల్డింగ్ ముందు భాగంలో ఆక్సిజన్ కేఫ్‌లు ఉంటాయి. వీధుల్లో తిరిగివచ్చిన వారు ఆ కేఫ్‌లో ఐదు నిమిషాలపాటు గాలి ఎగబీలుస్తూ గడపాలి. ఎంత మాస్కులు మొహానికి తగిలించుకున్నా కాలుష్యపు గాలి పక్క సందుల్లో నుంచి లోపలికి చొరబడిపోతుంది. ఆ గాలి మూలంగా ప్రాణాపాయం కలగకుండా వుండటానికి ఇలా ఆక్సిజన్ కేఫ్‌లలో గడపాల్సి వస్తోంది.

టూనా కాలేజీ ఆక్సిజన్ కేఫ్‌లో ఐదు నిముషాలు గడిపి నేరుగా క్యాంటిన్‌కెళ్ళింది.

అక్కడ జంబో, మిల్లీ, కోబ్రా 'ఫ్లాక్ పాయిజన్' తాగుతూ సిగరెట్లు వూదేస్తున్నారు. ఆ క్యాంటిన్ గోడకి ఒకవైపు మాడ్రన్ ఎగ్జాస్ట్ ఫ్యాన్లు పొగతో నిండిన గాలిని బయటికి తోలేస్తూ బయట గాలిని లోపలికి రానీయకుండా కాపాడుతున్నాయి. మరో పక్క బ్లోవర్స్ ఎయిర్ కండీషన్డ్ గాలిని లోపలికి వదులుతోంది. జంబో, మిల్లీ, కోబ్రా – ఈ పేర్లేమిటి అనుకుంటున్నారా? మనవాళ్ళు 'టామీ, జిమ్మీ' అని ఇంగ్లీషు బొచ్చుకుక్కల పేర్లు పెట్టుకోవడానికి ఇష్టపడుతున్నారు కానీ తెలుగు పేర్లు కాదు. పేర్లలో తెలుగుతనం టూనా జనరేషన్‌లో ఎవరికీ లేదు!

టూనా వెళ్ళి వాళ్ళ వద్ద కూర్చుంది.

''ఏంటి క్లాసుకి వెళ్ళలేదా?''

జంబో సిగరెట్ పొగ వదులుతూ ''ఆ బయోకంప్యూటర్స్ లెక్చరర్ క్లాసుకు అటెండైతే ఉన్న జుత్తు కూడా వూడిపోతుంది. వద్దు బాబోయ్...'' అన్నాడు.

కోబ్రా బ్లాక్ పాయిజన్ సిప్ చేస్తూ ''టూనా సాయంత్రం రైన్‌డాన్స్‌కి వస్తావా?'' అనడిగాడు.

''మూడ్ లేదు కోబ్రా!''

''దెన్ యు ఆర్ మిస్సింగ్ సమ్‌థింగ్ ప్రీషియస్!''

మిల్లీ జంబో చేతిలో ఉన్న సిగరెట్ లాక్కుంటూ ''ఐతే ఇప్పుడు ప్రోగ్రాం ఏమిటి? సినిమాకెళ్దామా?'' అనడిగింది.

''య... అందులో అనుమానమేమిటి? 'లవ్ స్టోరీ'కెళ్దాం'' జంబో అన్నాడు.

ఆ సినిమా పేరులో ప్రేమ ఉంది. కాని భూతద్దం పెట్టుకొని వెతికినా ఆ సినిమాలో ప్రేమ ఎక్కడా కనబడదు. సినిమా మొదటి రీలునుండే హీరో హీరోయిన్‌ని ఫ్లిక్ చేయడానికి ప్రయత్నిస్తుంటాడు.

పావుగంటలో హీరోయిన్ ఫ్లాట్ అయిపోతుంది. ఆ తర్వాత రెండు, మూడు బూతు పాటలు. నాలుగైదు బెడ్‌రూం సీన్లు. వాళ్ళ 'ప్రేమ' హీరోయిన్ తండ్రికి తెలియగానే బాంబులతో కొట్లాటలు.

హీరో కాళ్ళముందు రెండు, మూడు బాంబులు పడినా అతనికేమీ కాదు! దుమ్ము ధూళి నుండి చెక్కుచెదరకుండా బయటకొచ్చేస్తాడు!! అతనలా వచ్చేటప్పుడు అదిరిపోయేటటువంటి బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్!! హీరో హీరోయిన్ తండ్రిని పొడిచి అతని రక్తంతో హీరోయిన్‌కి తిలకం దిద్ది తాళి కడతాడు! సినిమా సూపర్ బంపర్ హిట్!

సినిమాలో సెక్స్, వయొలెన్స్ ఎంత ఎక్కువ వుంటే సినిమా అంత పెద్ద హిట్!!

''ఆ హీరోయిన్‌ని చూసి చూసి బోర్ కొడుతోంది! ఆ హీరో ఏంటి? ఎంత కొత్తవాడైనా సింగిల్ హ్యాండెడ్‌గా ఐదు వందల మందినేనా కొట్టేది? కనీసం వెయ్యిమందినన్నా హ్యాండిల్ చేయకపోతే ఎలా? సో ఛీప్! ఇట్స్ సో ఛీప్! నేను రాను ఆ సినిమాకి!'' కోబ్రా అన్నాడు.

''మరి ఇంక దేనికి వెళ్దాం?'' మిల్లీ అడిగింది.

''కాసనోవా కెళ్దామా? ఆ సినిమాకి పది 'బఫెల్లో' అవార్డ్స్ వచ్చింది కదా! మంచి మెసేజ్ వున్న సినిమా అని కూడా అంటున్నారు'' జంబో అన్నాడు.

''అవును. ప్రస్తుతం ఏ సినిమాకీ రెండుకంటే ఎక్కువ బఫెల్లో అవార్డులు రావడం లేదు! అలాంటిది 'కాసనోవా'కి పది వచ్చింది. దానికే వెళ్దాం!'' మిల్లీ అన్నది.

టూనా వాళ్ళ మాటలు వినకుండా ఏదో ఆలోచిస్తోంది. అది గమనించిన కోబ్రా ''టూనా... టూనా... ఏమిటి ఆలోచిస్తున్నావు?'' అనడిగాడు.

''అరవై సంవత్సరాల ముందు నీళ్ళు ఫ్రీ అంట. ఆ నీళ్ళు 'బ్లాక్‌పాయిజన్' కన్నా రుచిగా ఉండేవట!''

కోబ్రా కోపంగా ''ఎవరన్నారు?'' అనడిగాడు.

''టాక్సీ డ్రైవర్!''

''వాడి మొహం వాడికేమి తెలుసు?''

జంబో ఉత్సాహంగా చెప్పసాగాడు – ''ఈ బ్లాక్ పాయిజన్‌కి ఒక కథ ఉంది తెలుసా? ఒక మనిషి చనిపోయి గాడ్ దగ్గరికి వెళ్ళాడంట. అతను గాడ్‌ని 'దేవతలు అమృతం తాగుతారు. రాక్షసులు రక్తం తాగుతారు. మరి మానవులు యేమి తాగాలి?' అని నిలదీశాడంట.

అప్పుడు గాడ్ కాసేపు ఆలోచించి 'అమృతం తాగితే డెత్ ఉండదు! కనుక దాన్ని మానవులకి ఇవ్వలేను. రాక్షసులలాగా మీరు రక్తం తాగితే మీ చట్టం ఒప్పుకోదు. అఫ్‌కోర్స్.. మరో రెండు సంవత్సరాల్లో మీ చట్టం మీకా అవకాశం కలిగించబోతోంది. అది వేరే విషయం. ఈలోగా మీరు తాగడానికి ఏమి ప్రసాదించేదబ్బా?' అని తల గోక్కున్నారంట. అది వేరే విషయం.

అప్పుడు మనిషి 'ఏదైనా అమృతంలా టేస్టీగా ఉండేది ప్రసాదించండి' అని గాడ్‌ని వేడుకున్నాడంట. అతని భక్తికి ఉప్పొంగిపోయి గాడ్ భూలోకవాసులకి అమృతంలా ఎంతో రుచిగా వుండే 'బ్లాక్ పాయిజన్'ని ప్రసాదించారంట!'

''జంబో స్టుపిట్! నాకెందుకో అనుమానంగా ఉంది!! అది హెల్త్‌కి హానికరం అన్పిస్తోంది!''

టూనా 'సత్తెకాలం' మనిషి అని అందరి అభిప్రాయం. ఆమెది చాలా 'బ్యాక్‌వర్డ్ థింకింగ్' అని అందరూ అంటుంటారు. కోబ్రా బుస్సుమని పైకిలేచాడు.

''నో... యూ కాంట్ సే దట్!''

''హానికరం కాదని నువ్వు రుజువు చేయగలవా?'' టూనా ఛాలెంజింగ్‌గా అడిగింది.

జంబో కాసేపు ఆలోచించి అన్నాడు ''ఒక గ్లాస్ నీళ్ళు, ఒక గ్లాస్ బ్లాక్‌పాయిజన్ తీసుకుందాం. రెండిట్లో రెండు ఈగలు వేద్దాం! బ్లాక్ పాయిజన్‌లో వేసిన ఈగ నీళ్ళలో వేసిన ఈగకంటే ముందు చస్తే అది హానికరం! లేకపోతే లేదు!! సరేనా?''

టూనా ఒప్పుకుంది.

ముగ్గురూ మిల్లీని ల్యాబ్‌కి పంపారు... రెండు



ఈగలు పట్టుకురమ్మని! ఈగల కళ్ళపై వాళ్ళ కాలేజీ ల్యాబ్‌లో పరిశోధనలు జరుగుతున్నాయి. మిల్లీ వెళ్ళి రెండు బొద్దింకలు పట్టుకొచ్చింది.

"దీన్నెందుకే తెచ్చావు?" టూనా అడిగింది. బొద్దింకలంటే టూనాకి చచ్చేటంత అలర్జీ.

"ఈగలు చచ్చినా సరిగ్గా తెలీదు. అందుకే బొద్దింకలు పట్టుకొచ్చా" మిల్లీ తెలివిగా అంది.

నీళ్ళు, బ్లాక్ పాయిజన్ సమంగా నింపిన గ్లాసుల్లో బొద్దింకలేశారు. బ్లాక్ పాయిజన్‌లో వేసిన బొద్దింక పది క్షణాలపాటు గిలగిల కొట్టుకుని వెంటనే చచ్చిపోయింది.

"చూశావా... బ్లాక్ పాయిజన్ ఎంత హానిక రమో!" టూనా అంది.

"నీ మొహం... బ్లాక్ పాయిజన్ మన కడుపుల్లో పురుగులను ఇలానే చంపేస్తుంది! అది టానిక్ లాంటిది! ఆరోగ్యానికి ఎంతో మంచిది!" అంటూ కోబ్రా చచ్చిన బొద్దింకని బయటికి తీసి బ్లాక్ పాయి జన్‌ని గటగటా తాగేశాడు. జంబో, మిల్లీ "అవునవును" అన్నారు.

రాక్షస ప్రచార ప్రభావం!! టూనా నోటికి చేయి అడ్డంపెట్టుకుని వేగంగా టాయిలెట్ వైపుకి పరుగుతీసింది. వాష్‌బేసిన్ వద్ద భళ్ళుమని వాంతి చేసుకుంది. 'తప్పంతా మిల్లీది! దాన్ని బొద్దింకలు ఎవడు తెమ్మ న్నాడు? ఛీ... ఆ వెధవ, బొద్దింక చచ్చిన బ్లాక్‌పాయిజన్ ఎలా తాగే శాడు? ఛీ... ఛీ...' అనుకుంటూ మొహం కడుక్కుని మళ్ళీ క్యాంటిన్‌కె ళ్ళింది.

అందరూ సినిమాకి బయలుదే రారు. ఆక్సిజన్ మాస్కులు తగిలిం చుకుని కోబ్రా కారు వద్దకు చేరుకు న్నారు. కారు తిన్నగా థియేటర్ ముందు వెళ్ళి ఆగింది. టికెట్లు క్రెడిట్ కార్డుతో స్వాప్ చేయించుకొని థియేటర్ లోపలికెళ్ళి కూర్చున్నారు. సినిమా మొదలయింది.

హీరో కాసనోవా. అమ్మాయిల వెంట విచ్చలవి డిగా తిరుగుతుంటాడు. పెళ్ళయిన తర్వాత కూడా అతని చెడు అలవాటు మానుకోడు. చివరికి అతనికి ఎయిడ్స్ వచ్చి మరణిస్తాడు. డైరెక్టరు కనీసం పది బెడ్‌రూం సీన్లు చూపించి చివరగా అలా చేయడం తప్పు అని చెబుతాడు! అదే సందేశం!! చూపించా ల్సిందంతా చూపించి చివరగా సందేశం!! ఆ సందే శానికి ప్రతిష్ఠాత్మకమైన పది బఫెల్లో అవార్డ్స్! అన్నీ రికార్డులు బద్దలు కొట్టిన సినిమా! ఆ సినిమా రిలీ జైన మొదటిరోజు టిక్కెట్లకోసం తన్నుకొని ముగ్గురు చచ్చారు! 'టిక్కెట్లకోసం తన్నుకుని చచ్చేటంత ఆ సినిమాలో ఏముందబ్బా' అనుకుంటూ జనం తండోపతండాలుగా వచ్చి థియేటర్‌పై పడ్డారు. దాంతో ఆ సినిమా బంపర్ హిట్టయి కూర్చుంది.

"వావ్... వ్వాట్ ఏ మూవీ" థియేటర్ నుంచి బయటకొస్తూ జంబో అన్నాడు.

"యా... మార్వలెస్!" మిల్లీ అంది.

"మెసేజ్ ఈజ్ సూపర్బ్. రేపు మళ్ళీ వద్దామా?" కోబ్రా అడిగాడు.

జంబో కోపంగా "నీకిలాంటి అనుమానాలెందు కొస్తాయి? రేపు ఈ సినిమాకి ఖచ్చితంగా రావా ల్సిందే!" అన్నాడు.

టూనా మౌనంగా వాళ్ళ సంభాషణ వింటోంది. మిల్లీ "ఇప్పుడెక్కడికి?" అనడిగింది.


"లెట్ అస్ గో టు సమ్ బార్ అండ్ చిల్ అవుట్" జంబో అన్నాడు. నలుగురూ బార్‌కెళ్ళారు.

కోబ్రా బేరర్‌తో "త్రీ పెగ్స్ రమ్" అని చెప్పి టూనా వంక చూశాడు.

టూనా "సూప్" అంది.

బేరర్ వెళ్ళిన తర్వాత జంబో టూనాతో "నువ్వు మారాలి! ఇంకా ఇలా వుంటే ఎలా?" అనడిగాడు.

టూనా నవ్వింది. మిల్లీ సిగరెట్ వెలిగించింది.




బేరర్ రమ్ తెచ్చిపెట్టాడు. కోబ్రా ప్లాస్టిక్ యాత్ కావాలని బేరర్ నడిగాడు. అతను తెచ్చిచ్చాడు. కోబ్రా ఆ ప్లాస్టిక్ మూతలో రమ్ పోసి దానిపై లైట ర్‌తో వెలిగించాడు. నాలుగు క్షణాల తర్వాత మూతలో వున్న రమ్‌కి నిప్పు అంటుకుంది.

***

కోబ్రా నిప్పు అంటిన రమ్‌ని నోట్లో పోసుకు న్నాడు. అలా తాగడం కోబ్రా అలవాటు! అదే లేటెస్ట్ ఫ్యాషన్!! మరో ఆరు పెగ్గులు తాగి ప్యాకెట్ సిగరెట్లు వూదేశారు. నలుగురూ నాలుగు పోర్క్ ప్యాటీస్ తేనేశారు.

"నేను అర్జంటుగా షాపింగ్ చెయ్యాలి!" అంది మిల్లీ.

జంబో బేరర్‌కి క్రెడిట్ కార్డు ఇచ్చాడు. వాళ్ళు ఏ షాపింగ్ మాల్‌కి వెళ్ళాలో నిర్ణయించుకున్నారు.

బేరర్ కార్డు తెచ్చిచ్చాడు. అందరూ మాస్కులు పట్టుకుని బార్ నుంచి బయటపడ్డారు.

కారు షాపింగ్ మాల్ వద్ద ఆగింది.

"ఏమి కొనాలి?" కోబ్రా అడిగాడు.

"బట్టలు" అంది మిల్లీ.

"అర్జెంటన్నావు కదే?" టూనా అడిగింది.

"అవునే అర్జెంట్! వేసిన బట్టలే వేసుకుని విసుగు పుడుతోంది! ఈరోజు కొత్త డ్రెస్‌లో రైన్ డాన్స్‌కి వెళ్ళాలి!"

అందరూ బట్టల షాపులోకి దూరారు. మిల్లీ గంటసేపు షాపువాడిని విసిగించిన తర్వాత జత బట్టలు సెలెక్ట్ చేసుకుంది. బిల్లు కట్టేటప్పుడు మిల్లీ తన పర్సునుంచి ఐదు క్రెడిట్ కార్డులు బయటకి తీసి "షిట్" అంది.

"వ్వాట్ షిట్?" కోబ్రా అడిగాడు.

"బుల్‌షిట్"

"ఏమయింది?" టూనా అడిగింది.

"అన్నిట్లోనూ కాష్ లిమిట్ దాటిపోయింది! ఇప్పుడెలా?"

జంబో, కోబ్రా కార్డులు కూడా లిమిట్ దాటిపో యాయి.

"ఇప్పుడేమి చేద్దాం?" టూనా అడిగింది.

"మా డాడ్‌కి ఫోన్ చేస్తాను! డబ్బు పంపుతారేమో!"

మిల్లీ మొబైల్ తీసుకొని ఫోన్ చేసింది. మరో నిమిషం తర్వాత మిల్లీ తండ్రి లైన్‌లోకొచ్చారు.

"డాడ్... బట్టలు కొనుక్కోవాలి! డబ్బులు లేవు!!"

అటునుండి తండ్రి కంఠం "నీకు బుద్ధిలేదూ? క్రెడిట్ కార్డు ఏమ య్యింది?"

"డాడ్... క్రెడిట్ కార్డు ఉంటే మీకెందుకు ఫోన్ చేస్తాను? అన్నిట్లో కాష్ లిమిట్ దాటిపోయింది!"

"అంతమాత్రం జ్ఞానం లేకపోతే ఎలా? అన్నిట్లో కాష్ లిమిట్ అయి పోతే కొత్త కార్డు తీసుకోవాలని తెలీదా?"

"వో... సారీ డాడ్! ఇప్పుడే వెళ్ళి తీసుకుంటా! బై" అంటూ కాల్ డిస్‌కనెక్ట్ చేసింది మిల్లీ.

అందరూ ఆ షాపింగ్ మాల్‌లోనే ఉన్న బ్యాంకుకి వెళ్ళారు. జంబో, కోబ్రా కూడా కార్డు కావాలని అడిగారు. ఆ మల్టీనేషనల్ బ్యాంకుకు అలాంటివాళ్ళే కావాలి! పర్మనెంట్ ఎకౌంట్ నెంబరు తీసుకుని నాలుగుచోట్ల సంతకాలు పెట్టించుకొని మరేమీ అడగకుండా ఐదు నిమిషాల్లో ముగ్గురికీ క్రెడిట్ కార్డులు ఇచ్చారు.

"టూ.. నువ్వు కూడా వన్ కార్డు తీసుకోవచ్చు కదా!" మిల్లీ అంది.

"అవసరమున్నప్పుడు తీసుకుంటాలే!"

"హో... టూనా వెన్ యు ఆర్ గోయింగ్ టు ఛేంజ్?" జంబో అడిగాడు.

"టైమ్ వచ్చినప్పుడు!"

వాళ్ళు బట్టలషాపు కెళ్ళారు. మిల్లీ సెలెక్ట్ చేసు కున్న బట్టలకు బిల్ పేచేసింది.

'క్రెడిట్ కార్డు ఉంది కదా!' అని జంబో, కోబ్రా తలా రెండు జతల బట్టలు కొన్నారు.

మిల్లీ కొత్త కార్డులో కాష్ లిమిట్ ఉండడంతో జత హైహీల్స్ చెప్పులు, పర్‌ఫ్యూమ్, లిప్‌స్టిక్, కొత్త

బట్టలకి మ్యాచింగ్ కమ్మలు... ఇలా లిమిట్ అయిపోయేంతవరకు విజృంభించింది.

జంబో, కోబ్రా, షూస్, బెల్ట్, స్టైలిష్ కళ్ళజోళ్ళు... ఇలా డబ్బులు తగలబెట్టారు.

సాయంత్రం నాలుగయింది. టూనా ఇంటికెళ్తానంది.

''ఏమిటంత తొందర?'' అని మిల్లీ అడిగింది.

''రైన్ డ్యాన్స్‌కి రావడంలేదా?'' జంబో అడిగాడు.

''మూడ్ లేదు. ఇంటికెళ్తా''

''యు ఆర్ గోయింగ్ టు మిస్ వన్ డే ఆఫ్ యువర్ లైఫ్!'' కోబ్రా అన్నాడు.

''మేబి!'' అని వెనుదిరిగింది టూనా.

'ఐ థింక్ ఐ మిస్డ్ మై లైఫ్ నాట్ ఎ డే!'

టూనాకి టాక్సీడ్రైవర్‌తో మాట్లాడినప్పటినుంచి అదోలా ఉంది. ఏదో పోగొట్టుకున్న భావన! అదేమో ఆమెకే తెలీదు! టూనా ఫ్లాట్ ముందు టాక్సీ దిగి ఆక్సిజన్ కేఫ్‌లో కెళ్ళింది. కాసేపు ఆక్సిజన్ ఎగబీల్చి రిలాక్స్ అయింది. ఆ తర్వాత లిఫ్ట్ ఎక్కి నలభై తొమ్మిదవ ఫ్లోర్‌లో అడుగుపెట్టింది. టూనా అపార్ట్‌మెంట్ డోర్ నాబ్‌పై చెయ్యి పెట్టింది. ఆ నాబ్‌లో ఉన్న కంప్యూటర్ చిప్ టూనా వేలిముద్రలను గుర్తించింది. నాబ్ దానంతట అదే యాంటీక్లాక్ వైస్ డైరెక్షన్‌లో తిరగడంతో డోర్ తెరుచుకొంది. టూనా లోపలికి అడుగుపెట్టగానే డోర్ మళ్ళీ మూసుకుపోయింది. టూనా సోఫాపైన చతికిలబడి టీవీ ఆన్ చేసింది. ఏదో న్యూస్ ఛానల్. ఎవరో మంత్రి లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడంట. మాయాపూర్ రాష్ట్ర మంత్రి.

మరో న్యూస్ ఛానల్. ఏదో చర్చ జరుగుతోంది. ఎదురెదురుగా ఇద్దరు పెద్దమనుష్యులు కూర్చుని జోరుగా వాదించుకుంటున్నారు.

ఒకాయన ఆవేశంగా అంటున్నాడు - ''మన దేశం బ్రిటిషు వాళ్ళ ఆధీనంలో వుంటే ఎంతో అభివృద్ధి చెందేది! ఇంకా కొన్ని రాష్ట్రాల్లో డిస్కోలు కూడా లేవు! ఎంత అవమానకరం? మల్టీప్లెక్సులు లేవు! బ్రిటిషు వాళ్ళు వుండివుంటే ప్రతి ఇంట్లో ఈరోజున ఒక బ్లాక్‌పాయిజన్ కొళాయి ఉండేది! రోజుకి కనీసం ఒక సినిమా అయినా రిలీజ్ అయ్యేది! ప్రజలు బోరుకొట్టి చస్తున్నారు! ఇన్ని సంవత్సరాల్లో మనం ఏమి అభివృద్ధి సాధించినట్టు?''

మరో ఆయన కొంచెం చిన్నబుచ్చుకుని ''మీరనేది నిజమే! కానీ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ లాంటివాళ్ళు ఎంత త్యాగం చేశారో మీరు మరచిపోతున్నారు! గాంధీజీ అనుక్షణం చావుకు భయపడుతూ మారణాయుధాలతో బ్రిటిషు వాళ్ళ రక్తం కళ్ళజూస్తూ మనకు స్వాతంత్ర్యం సంపాదించిపెట్టారు!''

''అదే వాళ్ళు చేసిన తప్పు! అందుకే మనదేశ పరిస్థితి ఇలా తగలడింది! రాష్ట్రానికో డిస్కో కూడా లేకుండా!''

టూనా ఆలోచించసాగింది. 'గాంధీ ఎవరబ్బా? పేరు ఎక్కడో విన్నట్లే వుంది! ఎవరబ్బా? ఎవరైతే మనకెందుకులే!' అనుకుంటూ ఛానల్ మార్చింది.

టూనా ఎక్కువసేపు ఆలోచించలేదు. టూనానే కాదు ఆమె జనరేషన్ వాళ్ళంతా కూడా ఎక్కువసేపు ఆలోచించలేరు. ఆలోచిస్తే తల పగిలిపోయేటంత నొప్పి కలుగుతుంది. మనిషి ఏ అవయవమైనా వాడుకలో లేనప్పుడు 'సృష్టి' దాన్ని వెనక్కి తీసేసుకుంటుంది. మనిషి ఆలోచించడం మానేశాడు. దాంతో మనిషి మెదడు నుంచి ఆలోచిస్తే శక్తిని 'సృష్టి' వెనక్కు తీసేసుకుంటుంది. నీటిలో రాయి విసిరినప్పుడు దాని ఉపరి భాగాన ఏర్పడే వలయాల్లా ఉన్నాయి మనిషి ఆలోచనలు! నీటిలోకి చొచ్చుకుపోయిన రాయిలా లోతుగా ఉండడం లేదు! అస్సలు ఆలోచించేటంత సమయం వాళ్ళకెక్కడిది? టీవీలు, సినిమాలు, పార్టీలు, తాగుడు.. వీటికే సమయం సరిపోవడం లేదు! ఇంక ఆలోచించడమా?

టీవీలో ఎవరో సాములు... ఎర్రటి బట్టల్లో ఉన్నాడు. ఆవేశంతో ఊగిపోతూ మాట్లాడుతున్నాడు. ''రామాయణంలో కృష్ణుడేమన్నాడో ఎంతమందికి తెలుసు? కృష్ణుడు హనుమంతునికి ఉపదేశించిన భగవద్గీత పేరు ఎంతమంది విని ఉన్నారు? కాలం భ్రష్టుపట్టిపోయింది. వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు, ఉపనిషత్తులు చదివేవాడు ఒక్కడు కూడా లేడు! ఈ మాయనుంచి యువత ఎప్పుడు బయటపడుతుంది? ఈ శరీరం తృణప్రాయమని, ఆత్మ శాశ్వతమని ఎప్పుడు తెలుసుకుంటుంది? ఈ సమాజాన్ని ఎవరూ కాపాడలేరు. ఈ సమాజం కుళ్ళిపోయింది! చెదలు పట్టిపోతుంది..''

టూనా ఛానల్ మార్చింది. 'ఇంతకీ రామాయణంలో కృష్ణుడు హనుమంతునికి ఏమని ఉపదేశించాడు? భగవద్గీత అంటే ఏమిటి? గ్రాండీని అడిగితే పోలా?' అనుకుంటూ టూనా ఆమె గదిలోకి వెళ్ళింది. 'గ్రాండీ కళ్ళు తెరిచి నిద్రపోతోందే' అనుకుంటూ టూనా ఆమెను కుదిపింది. గ్రాండ్‌మా తలవాల్చి పక్కకు ఒరిగిపోయింది. టూనా 'గ్రాండీ... గ్రాండీ' అని రెండుసార్లు కుదిపింది. గ్రాండ్‌మాలో ఉలుకూ పలుకూ లేదు. ''వో.. షి ఈజ్ డెడ్'' టూనా గ్రాండ్‌మా కళ్ళు మూసింది. మొబైల్ అందుకుని విల్లీకి ఫోన్ చేసింది.

''హల్లో... మామ్... గ్రాండీ ఈజ్ నో మోర్!''

''వో టూనా... క్లబ్‌లో కొత్తగా చేరిన మ్యాడీ మూడో కూతురి చిన్నకొడుక్కి బర్త్‌డే! పార్టీ ఉంది. ఈరోజే చెప్పాడు. తప్పకుండా వస్తానని చెప్పాను! నువ్వో పని చెయ్యి... డాడ్‌కి ఫోన్ చెయ్యి!'' అంటూ విల్లీ ఫోన్ పెట్టేసింది.

టూనా హర్షకి ఫోన్ చేసింది. ''ఎందుకు ఫోన్ చేశావ్?'' డైరెక్ట్‌గా అడిగాడు హర్ష.

''గ్రాండీ ఈజ్ నో మోర్ డాడ్!''

''వో... ఈరోజు ఆఫీసులో ప్రమోషన్ డిక్లేర్ చేస్తున్నారని చెప్పాను కదా! విల్లీకి ఫోన్ చేసి చెప్పు!''

''డాడ్, మామ్‌కి క్లబ్‌లో సడన్‌గా ఏదో పార్టీ వచ్చిపడిందంట! నీకు చెప్పమంది!''

''టూనా... నువ్వే తీసుకెళ్ళి క్రిమేషన్ సెంటర్‌లో అప్పగించేయ్! అంతా వాళ్ళే చూసుకుంటారు!! అన్నట్లు నీ క్రెడిట్ కార్డులో క్యాష్ అవైలబుల్ కదా!''

''య...'' అంటూ కాల్ డిస్‌కనెక్ట్ చేయబోతుండగా అవతల నుంచి హర్ష కంఠం వినబడింది.

''యస్... డాడ్''

''హడావిడిలో ఆక్సిజన్ మాస్క్ మర్చిపోవద్దు! బీ కేర్‌ఫుల్..''

''ఓకే డాడ్!''

టూనా తమ్ముడు మింటూ గదికి వెళ్ళింది.

## జలుబు నివారణకు....

- టీ డికాక్షన్‌లో తులసి ఆకులను వేసి మరిగిన తరువాత రోజుకు రెండుసార్లు తాగితే జలుబు ఇట్టే తగ్గుతుంది.
- ఒక కప్పు వేడిపాలలో అరచెంచాడు పసుపు కలిపి తాగండి
- పటికను కాల్చి మెత్తగా నూరి గోరువెచ్చని నీటిలో కలుపుకొని రోజుకు రెండు సార్లు తాగాలి.
- పెరుగులో మిరియాల పొడి కలిపి తింటే జలుబు తగ్గుముఖం పడుతుంది.
- అనాసపండు రసంలో మిరియాల పొడి, ఉప్పు కలిపి తాగాలి.
- పుదీనా, కర్పూరం లేదా యూకలిప్టస్ ఆయిల్‌ను ముక్కుకు మర్దన చేసి వాటి ఘాటు వాసనను పీలుస్తుంటే రిలీఫ్‌గా వుంటుంది.
- ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒక రెండు తులసి ఆకులను తిని ఓ చెంచాడు తేనె తాగి పిమ్మట గ్లాసుడు గోరువెచ్చని నీరు తాగితే ముక్కు కారడం నిలుస్తుంది.
- వెల్లుల్లి రేకులను కాల్చి చితక్కొట్టి పావు స్పూన్ రసాన్ని, పావు స్పూన్ తేనె కలిపి సేవించాలి.
- పసుపు కొమ్ము ముక్కల్ని నేతిలో వేయించి పొడి చేసి ఒక గ్రాము చూర్ణాన్ని కొంచెం పాలలో రెండు పూటలా తీసుకోవాలి.
- దాల్చిన చెక్క, మిరియాలు,యాలకులు, జీలకర్ర ను చూర్ణంగా చేసి వీటిని సమపాళ్లలో కలిపి, దీనిని ముక్కుపొడి మాదిరిగా పీలుస్తుంటే జలుబుతగ్గి ఉపశమనం కలుగుతుంది.
- జాజికాయను వేడినీటిలో అరగదీసి ముక్కు పైన, నుదుటి పైన పట్టి వేస్తే మంచి ఫలితం వుంటుంది.
- ఒక గ్రాము శొంఠి చూర్ణాన్ని కాస్త ఉప్పులో బాగా కలిపి తేనె మిశ్రమంతో క్రమం తప్పకుండా ప్రతి పూటా తీసుకోవాలి.
- వస కొమ్ములను పొడి చేసి ముక్కు రంధ్రం ద్వారా సేవించాలి.
- తులసి, అల్లం ముక్కల రసం తేనెతో కలిపి మూడు పూటలా సేవిస్తే జలుబు తగ్గుతుంది.

జి.శ్రీహరి



## ఆతనే నా గాడ్‌ఫాదర్

నేను గ్లామర్‌గా కనిపించినా, సెక్సీగా కనిపించినా, రొమాంటిక్‌గా కనిపించినా ఆ క్రెడిట్ అంతా అతనిదే. అసలు చెప్పాలంటే నాకు ఆయన గాడ్‌ఫాదర్ లాంటి వాడు అంటూ రామ్ గోపాల్ వర్మను నిషాకొఠారి తెగ పొగిడేస్తోంది. సర్కార్, జేమ్స్, శివ 2006 లాంటి సినిమాల్లో నటించిన నిషా అదృష్టం బాగానే వుంది. కానీ ఇప్పుడో చిన్న అనుమానం పట్టుకుంది. ఇప్పుడు రామ్‌గోపాల్ వర్మ జియాఖాన్‌తో దోస్తీ కట్టాడన్నదే. జియాతో ఎంత దోస్త్‌గా వున్నా నన్ను మాత్రం ఆయన ఇంకా చెయిపట్టుకునే వుంటారు. అంటూ కాసింత అనుమానంగానే మాట్లాడుతోంది నిషా. అయినా కళ్లముందు ఊర్మిళ, అంత్ర లాంటి వాళ్లందరూ నిషాకు కనిపించలేదేమో!

వాడు వీడియోగేమ్ ఆడుతున్నాడు.

''ఒరేయ్ గ్రాండీ పోయింది. నాతోపాటు క్రిమేషన్ సెంటర్ దాకా రా'' అంది.

''నేను వీడియోగేమ్ ఆడుకుంటున్నాను... కనబడట్లేదా?''

''పోనీ గ్రాండ్‌ని కిందదాకా తీసుకెళ్ళడానికి హెల్ప్ చెయ్యి!''

మింటూ చిటపటలాడుతూ పైకి లేచాడు. ఇద్దరు ఆక్సిజన్ మాస్కులు తగిలించుకుని గ్రాండ్‌మాని కిందదాకా తీసుకెళ్ళారు. నిమిషం తర్వాత టాక్సీ వచ్చింది. అది పొద్దున టూనా ఎక్కిన టాక్సీనే!

డ్రైవర్ నవ్వుతూ – ''నువ్వా? ఎక్కడికి?'' అనడిగాడు.

''క్రిమేషన్ సెంటర్‌కి!''

''వో... అందుకేనా గ్రాండీకి ఆక్సిజన్ మాస్క్ లేదం! ఓకే... సిట్!''

టూనా గ్రాండీతోపాటు టాక్సీ ఎక్కిన తర్వాత మింటూ వీడియో గేమ్ ఆడుకోవడానికి వెళ్ళిపోయాడు.

కాసేపు మౌనంగా ఉండి డ్రైవర్ ''ముందు మనుష్యుల మధ్య 'ప్రేమ' అనేది ఉండేదట! అది ఇప్పుడు సినిమాల్లో చూపిస్తున్న 'ప్రేమ' కాదట! వేరే రకమంట! మా గ్రాండ్‌మా అదిప్పుడు లేదని బాధపడుతుంటుంది. నౌ... మీ గ్రాండీని చూస్తుంటే అది నిజమే అన్పిస్తోంది'' అన్నాడు.

టూనా జవాబు చెప్పలేదు. క్రిమేషన్ సెంటర్ వచ్చింది.

''గ్రాండీని లోపలికి తీసుకెళ్ళడానికి హెల్ప్ చెయ్యి!'' టూనా అంది.

''దానికి ఎక్స్‌ట్రా చార్జి అవుతుంది!''

''యస్ ఐ నో!''

ఇద్దరూ గ్రాండ్‌మాని లోపలికి తీసుకెళ్ళారు. ఆఫీసు గది బయటనున్న స్ట్రెచర్‌పై ఆమెను పడుకోబెట్టారు. డ్రైవర్ ఆ స్ట్రెచర్ పక్కనే వున్న కుర్చీపై చతికిలబడ్డాడు. టూనా ఆఫీసు లోపలికెళ్ళింది.

అదో మల్టీనేషనల్ క్రిమేషన్ సెంటర్! ఇంద్రభవనంలా మిలమిలలాడిపోతూ వుంది.

సూటు, బూటుతో ఓ వ్యక్తి కూర్చుని వున్నాడు.

''యస్... వాట్ కెన్ ఐ డూ ఫర్ యు?'' అతనడిగాడు.

''మై గ్రాండీ ఎక్స్‌పైర్డ్!

''యు వ్యాంట్ ఆషస్? దానికి ఎక్కువ ఖర్చవుతుంది!''

'డాడ్‌ని అడగడం మర్చిపోయానే! ఆష్‌తో ఏమి చేసుకుంటాం?'

''వద్దు''

''మీకు శ్రమ లేకుండా ఆష్‌ని మేమే గంగానదిలో కలుపుతాం! ఈస్ ఇట్ ఆక్సెప్టబుల్? దానికి ఎక్కువ ఖర్చవుతుంది.!''

''య...''

''డివిడి కావాలా?''

''వ్వాట్?''

''అదే... క్రిమేషన్ జరిగేటప్పుడు వీడియో కవరేజ్ ఇచ్చి దాన్ని డివిడిగా కన్వర్ట్ చేస్తాం! ఆ డివిడి కావాలా?''

''యస్!''

''మీ అడ్రస్ చెప్పండి!''

టూనా అడ్రస్ చెప్పి వాళ్ళ ఛార్జెస్ పేచేసి క్రిమేషన్ సెంటర్ నుంచి బయటపడింది.

ఆమె అపార్ట్‌మెంట్ చేరుకునేసరికి బాగా అలసిపోయింది. సోఫాలోకూర్చుని కళ్ళు మూసుకుంది.

టాక్సీ డ్రైవర్ అన్న మాటలే గుర్తుకు రాసాగింది.

మరో గంట తర్వాత హర్ష వచ్చాడు. ఆనందంతో అతని మొహం వెలిగిపోతోంది.

టూనాని కుదిపి ''తొందరగా రెడీ అవ్వు! కమాన్ క్విక్..'' హడావుడి పడుతూ అన్నాడు.

''ఎందుకు డాడ్?''

''ప్రమోషన్ వచ్చింది! ఫ్రెండ్స్‌ని పార్టీకి ఇన్వైట్ చేశాను.''

''డాడ్.. గ్రాండీ..''

''వో.. మరచిపోయాను! అన్నట్లు క్రిమేషన్ డివిడి ఆర్డర్ ఇచ్చావా?''

''య... ఇచ్చాను!''

''థాంక్ గాడ్.. క్రిమేషన్ తర్వాత తీరిగ్గా డివిడిలో చూసుకుందాంలే! నువ్వు తొందరగా కదులు... పార్టీకి టైమవుతోంది. ఫ్రెండ్స్ ఈపాటికి వచ్చేస్తూంటారు.

టూనా తల విదిలించి బద్ధకంగా సోఫానుంచి లేచి నిలబడింది.

★